గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.సి.వి.నాగార్జున రెడ్డి

సివిల్ మిస్లేనియస్ అప్పీలు నెం.90/2015

తేదీ: 11.03.2015

ఉత్తర్వు:

మధ్యంతర ఉత్తర్వు దరఖాస్తు దశలో, అప్పీలు విచారణకు తీసుకొనబడినది మరియు ఇరు పక్షాల అంగీకారంతో పరిష్కరించబడుచున్నది.

అప్పీలుదారులను దావా షెడ్యూల్ ఆస్థి నుండి తేది.30-06-2017. నాటికి ముగియు 72 నెలలు కాలము వరకు, ఖాళీ చేయకుండా నిరోధించుటకు లేక ప్రత్యామ్నాయముగా, ప్రతి ఒక్క ప్రతివాదికి, అప్పీలుదారులు రూ.4,00,001/- చెల్లించునట్లుగానూ, మరియు వారు దావా షెడ్యూల్ ఆవరణను ఖాళీ చేయు వరకు, క్రమం తప్పకుండా నెలవారీ అద్దె చెల్లించుటకు అప్పీలుదారులను ఆదేశించవలెనని శాశ్వత నిషేద ఉత్తర్వు కొరకు ప్రతివాదులు సికింద్రాబాద్, 3వ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఓ.ఎస్.నెం.17/2015ను దాఖలు చేసెను. దావాతో పాటుగా, 72 నెలలు కాలం ముగియు వరకు షెడ్యూల్ ఆస్థి నుండి అప్పీలుదారులు ఖాళీ చేయుట నుండి నిరోధించుచు తాత్కాల నిషేధ ఉత్తర్వు జారీ కొరకు, సివిల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్ 151తో చదువబడు ఆర్డర్ – XXXIX రూల్-1 క్రింద ప్రతివాదులు ఐ.ఏ.నెం. 82/2015 దాఖలు చేసెను. 72 నెలలు ముగియు వరకు, అప్పీలుదారులను పిటిషన్- షెడ్యూల్ ఆస్థి నుండి ఖాళీ చేయుట నుండి నిరోధించుచూ క్రింది కోర్టు తేది.09-02-2015 ఉత్తర్వు ద్వారా తాత్కాలిక మధ్యంతర నిషేధాజ్ఞను అమలు పర్చెను. ఈ ఉత్తర్వు వలన నష్టపడిన అప్పీలుదారులు ప్రస్తుత అప్పీలును దాఖలు చేసెను.

సాధారణంగా, తాత్కాల మధ్యంతర ఉత్తర్వుకు వ్యతిరేకంగా అప్పీలును పరిగణించుటకు, ఈ కోర్టు ఇష్టపడుట లేదు. కానీ, సిపిసి. ఆర్డర్ XXXIX రూల్-3 నిబంధనలలో ఉన్న శాసన బద్ధమైన షరతులను అనుసరించుటలో క్రింది కోర్టు ఈ కేసు ఒక మినహాయింపుగా ఈ కోర్టు గమనించినది. నిషేధాజ్ఞను ఇచ్చుటకు ముందు, ప్రత్యర్ధి కక్షిదారునకు కోర్టు నోటీసు ఇవ్వవలెనని, సిపిసి ఆర్డర్-XXXIXలోని రూల్-3 నిర్దేశించుచున్నది.కానీ, అందులో ఉన్న నిబంధన ఈ రూల్ కు ఒక మినహాయింపు కల్గియున్నది, దాని ఆలోచన ఏమనగా, ప్రత్యర్ధి కక్షిదారునకు, దరఖాస్తు యొక్క నోటీసు ఇవ్వకుండా, ఎక్కడైతే కోర్టు నిషేదాజ్ఞ ఇవ్వటానికి ప్రతిపాదించునో, జాప్యత వలన,నిషేదాజ్ఞ ఇచ్చుటలోని లక్ష్యమునకు భంగము కల్గించ్చునను , అభిప్రాయంనకు కారణములను నమోదు చేయవలెను మరియు దరఖాస్తుదారు ఈ క్రింది వాటిని నిర్వర్తించవలెను :

ఎ) ప్రత్యర్ధి కక్షిదారునికి అందచేయవలెను, నిషేదాజ్ఞ అనుమతి ఉత్తర్వు పొందిన వెను వెంటనే అతనికి రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా పంపడం, మరియు నిషేధాజ్ఞ దరఖాస్తు ప్రతిని వీటితో పాటుగా-

(i) దరఖాస్తును బలపర్చుచూ వేసిన ప్రమాణ పత్రము ప్రతి;

(ii) వాద పత్రము ప్రతి; మరియు

(iii) దరఖాస్తుదారు ఆధారపడు సాక్ష్య పత్రముల ప్రతులు; మరియు

ఎ(బి) అటువంటి నిషేదాజ్ఞ ఇవ్వబడిన రోజున, లేక ఆ మరుసటి రోజున గాని, పైన చెప్పబడిన, ఆ విధంగా అందచేయబడిన లేక పంపియున్న ప్రతులను పేర్కొనుచు ఒక ప్రమాణ పత్రము.

తాతా ల మధ్యంతర నిషేధాజ్ఞ ఇచ్చుటకు ఎటువంటి కారణాలను చూపించ లేదని, క్రింది కోర్టు యొక్క ఉత్తర్వు యొక్క పరిశీలన చూపును. ఈ వాస్తవమును ప్రతివాదుల తరపు విద్యావంతుడైన న్యాయమూర్తి వివాదపర్చలేదు. అందువలన, సి.పి.సి. యొక్క ఆర్డర్ –XXXIX, రూల్–3 యొక్క శాసన బద్ధమైన నిబంధన యొక్క అతిక్రమణతో జారీ చేసిన క్రింది కోర్టు యొక్క ఉత్తర్వు నిలువ జాలదు మరియు, ఆ ప్రకారంగా అది రద్దు చేయబడినది అప్పీలుదారులకు నోటీసు ఇచ్చిన తదుపరి, ఐ.ఎ.నెం. 82/2015ను పరిష్కరించవలెనని క్రింది కోర్టు ఆదేశించబడినది.

ఆ ప్రకారంగా అప్పీలు అనుకూలంగా పరిష్కరించబడినది.

అప్పీలు పరిష్కరించబడిన క్రమంలో, మధ్యంతర ఉపశమనమునకు అప్పీలుదారులు దాఖలు చేసిన సి.ఏం.ఎ.ఏం.పి.నెం.164/2015, నిష్ఫలమైనదిగా కొట్టివేయబడినది.

న్యాయమూర్తి, సి.వి. నాగార్జున రెడ్డి

తేదీ : *11*,మార్చి,*2015*